కేశాపూర్‌లో మంచినీటి కొరత

- గ్రామస్తులకు సరిపోని ట్యాంక్ నీళ్లు
- పట్టించుకోని పాలకవర్గం

నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలం కేశాపూర్ గ్రామంలో మంచి నీటి కొరత నెలకొంది. గ్రామంలోని మంచినీటి ట్యాంక్‌కు గ్రామ జనాభాకు సరిపడేంత నీటి సామర్థ్యం లేకపోవటంతో ప్రజల అవసరాలు సగమే తీరుతున్నాయి. దీంతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. 2000 సంవత్సరంలో 60వేల లీటర్ల నీటి సామర్థ్యంతో ట్యాంక్‌ను నిర్మించగా.. అప్పటి మంత్రి మండవ వేంకటేశ్వర్‌రావు ప్రారంభించారు. ప్రస్తుతం జనాభా పెరగడంతో ట్యాంక్ నీళ్లు సరిపోవడం లేదు.

ట్యాంక్‌కు లీకేజీలు..

గ్రామంలో 23 సంవత్సరాల క్రితం నిర్మించిన మంచినీటి ట్యాంక్‌తో పాటు ఆనాడు వేసిన పైప్‌లే ఉన్నాయి. గ్రామంలో కొత్తగా కాలనీలు వెలిశాయి. వెలసిన కొన్ని కాలనీలలో మిషన్ భగీరథ పైపులు వేయగా, మరికొన్ని కాలనీలో పైపులు వేయలేదు. దాంతో ఆ కాలనీవాసులకు మంచినీటి సరఫరా కాకపోవటంతో కొద్దిదూరం వెళ్లి తెచ్చుకుంటున్నారు. అసలే వేసవి కాలం కావటంతో నీటి వినియోగం ఎక్కువగా ఉంటుంది. ఓ పక్క జనాభాకు సరిపడేంత నీళ్లు సరిపోక పోగా, మరోపక్క ట్యాంక్‌కు లీకేజీలు ఉండటంతో నీరు వృథాగా పోతోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, నూతన ట్యాంక్ నిర్మించి, గ్రామ జనాభాకు సరిపడేవిధంగా నీటిని సరఫరా చేసి, ఇబ్బందులను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.



శిథిలావస్థకు చేరుకున్న మంచినీటి ట్యాంక్

ప్రతిపాదనలు పెట్టాం..



ప్రస్తుతం ఉన్న మంచినీటి ట్యాంక్ గ్రామ జనాభాకు సరిపడేంత లేదు. దీనిని దృష్టిలో పెట్టుకుని రాబోవు 20 సంవత్సరాల జనాభాకు అనుగుణంగా ట్యాంక్ నిర్మించాలని ఎమ్మెల్యే, ఇరిగేషన్ అధికారుల వద్ద ప్రతిపాదనలు పెట్టాం. ప్రస్తుతం ఉన్న ట్యాంక్ లీకేజీలు అవుతుండటంతో నీరు వృథాగా పోతోంది. మరమ్మతులు చేయాలని అధికారులను కోరిన పట్టించుకోవటంలేదు.

–మల్లె వనిత, సర్పంచ్

నీళ్లు సరిపోవటంలేదు..

గ్రామంలో అందరికి నీళ్లు సరిపోవటంలేదు. మరో 60వేల లీటర్ల కెపాసిటీ గల కొత్త ట్యాంక్‌ను నిర్మించాలి. ప్రస్తుతం సరఫరా అవుతున్న నీళ్లు పూర్తి అవసరాలు తీరటంలేదు. కొంతమంది చెరువుకు వెళ్లి బట్టలు ఉతుక్కొవాల్సి వస్తుంది.



–రాజు, గ్రామస్తుడు

పాత పైపులే ఉన్నాయి..

గతంలో వాటర్ ట్యాంక్ నిర్మించిన సమయంలో వేసిన పైపులే ఇప్పుడు ఉన్నాయి. గ్రామంలో అనేక కాలనీలు వెలిశాయి. ఆ కాలనీలకు పైప్‌లైన్లు వేయలేక పోవటంతో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తప్పటం లేదు. మంచినీళ్లు కొనే స్తోమత లేనివారికి ఈ ఇబ్బందులు తప్పటంలేదు.



–గుండ్రవు శ్రీనివాస్, గ్రామస్తుడు

క్లుప్తంగా

పశువైద్య కళాశాల ఏర్పాటు చేయాలి



తెయూ(డిచ్‌పల్లి): జిల్లాలో పశువైద్య కళాశాల (వెటర్నరీ కాలేజీ)ను ఏర్పాటు చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం వారు తహసీల్దార్ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. జిల్లాలో పశుసంపద అభివృద్ధి, రక్షణ కోసం స్థానిక మంత్రి చొరవ తీసుకొని జిల్లాలో పశువైద్య కళాశాలను ఏర్పాటు చేయాలని కోరారు. నాయకులు సంతోష్, సునీల్, శివసాయి, వరుణ్ పాల్గొన్నారు.

జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయాలి



సిరికొండ: సూర్యాపేట జిల్లాలో జరిగే అఖిల భారత రైతుకూలీ సంఘం రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌ను విజయవంతం చేయాలని సంఘం ఆర్మూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి కారల్‌మార్క్స్ కోరారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. ఈనెల 24, 25 తేదిలలో జనరల్ కౌన్సిల్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నాయకులు భూమేష్, ఎల్లయ్య, గంగారం, కృష్ణ, గులాంహుస్సేన్ పాల్గొన్నారు.

నిజనిర్ధారణ చేయాలి



సిరికొండ: జిల్లాలోని వివిధ గ్రామాల్లో బేడ, బుడగ జంగం కులస్తులు, గోసంగి కులస్తులమని చెప్పి కుల ధృవపత్రాలు పొందుతున్నారని, దీనిపై డీఎల్‌ఎస్‌సీ కమిటీ ద్వారా నిజనిర్ధారణ చేయాలని, అక్రమంగా తీసుకున్న సర్టిఫికెట్లను రద్దు చేయాలని జిల్లా గోసంగి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం వారు కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతును కలిసి వినతిపత్రం అందజేశారు. జిల్లా అధ్యక్షుడు సాయిచరణ్, ప్రధాన కార్యదర్శి భాస్కర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాయామ ఉపాధ్యాయులను ఇన్విజిలేటర్లుగా నియమించాలి



నిజామాబాద్‌నాగారం: ఈనెల 25నుంచి నిర్వహించే ఓపెన్ స్కూల్ పరీక్షల్లో వ్యాయామ ఉపాధ్యాయులను ఇన్విజిలేటర్లుగా నియమించాలని వారు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు శుక్రవారం డీఈవో దుర్గాప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. వ్యాయమ ఉపాధ్యాయ సంఘం నాయకులు పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ



నిజామాబాద్ సిటీ: నగరంలో శుక్రవారం రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో వడదెబ్బ నివారణ కరపత్రాలను నిజామాబాద్ ఏసీపీ కిరణ్‌కుమార్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ అధ్యక్షుడు సతీష్, సభ్యులు శ్రీనివాసరావు, దర్శన్ సింగ్ సోకి, జ్ఞాన ప్రకాష్, సుధీర్ గుప్తా, ప్రసన్నకుమారి, ఇందూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

12రకాల సరుకులు ఇవ్వాలి

మోపాల్(నిజామాబాద్‌రూరల్): రేషన్‌షాపుల్లో ప్రతి మనిషికి 10కిలోల చొప్పున సన్నబియ్యం, 12 రకాల సరుకులను అందించాలని పీవోడబ్ల్యూ జిల్లా నాయకురాలు చంద్రపు గౌర డిమాండ్ చేశారు. మండలంలోని తాడెం గ్రామంలో శుక్రవారం పీవోడబ్ల్యూ, పీవైఎల్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టారు. ఈసందర్భంగా గౌర మాట్లాడుతూ.. పేద కుటుంబాలకు కొత్త రేషన్‌కార్డులు ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్లను రూ.500లకే సబ్సిడీపై అందించాలన్నారు. నాయకులు అమృత, గంగామణి, ఇందిరా, బంటు శోభ, పద్మ, సాయమ్మ, రేఖ తదితరులు పాల్గొన్నారు.

అసైన్డ్ భూమిని పేదలకు పంపిణీ చేయాలి

సుభాష్‌నగర్: నిజామాబాద్ రూరల్ మండలంలోని మల్కాపూర్ (ఏ), లక్ష్మాపూర్(ఏ) గ్రామాల్లోని నిరుపేద కుటుంబాలకు సర్వేనెంబర్ 339లోగల 360 ఎకరాలను పంపిణీ చేయాలని మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ భూపతిరెడ్డి డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం గ్రామస్తులతో కలిసి కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతుకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాత ముత్తాతల నుంచి ఈ భూమిలో మొక్కజొన్న, సోయా, శనగతోపాటు మరికొందరు రైతులు వరి సాగు చేసుకుంటున్నారు. గత కొన్నేళ్లగా ప్రభుత్వం ఆ భూమిని స్వాధీనం చేసుకుని ధాత్రి టౌన్‌షిప్ పేరుతో రియల్ ఎస్టేట్ చేస్తుందని ఆరోపించారు. ఈ భూమిలో ఇప్పటికే 80ఎకరాల్లో కొందరు ప్రయివేటు వ్యక్తులు గోదాంలు కట్టుకున్నారని, గ్రామీణ పార్కు పేరుతో 20 ఎకరాల భూమిని తీసుకున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ఆ భూమిని వెంటనే అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్‌చేశారు. కాంగ్రెస్ కిసాన్ ఖేత్ అధ్యక్షుడు ముప్ప గంగారెడ్డి, శ్రీనివాస్, మల్కాపూర్ గ్రామస్తులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ భూపతిరెడ్డి

వడ్లు తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

డిచ్‌పల్లి: అకాల వర్షానికి పంట తడవకుండా రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తహసీల్దార్ శ్రీనివాసరావు, ఏవో రాంబాబు సూచించారు. మండలంలోని ధర్మారం(బి), మెంట్రాజ్‌పల్లి, సుద్దపల్లి గ్రామాల్లో కొనుగోలు కేంద్రాల వద్ద కాంటా కోసం ఆరబోసిన వడ్లకుప్పలను శుక్రవారం వారు సందర్శించారు. ఈ సీజన్‌లో బాయిల్డ్ రైస్‌మిల్లులు లేవని, దీంతో తడిసిన, మొలకలు వచ్చిన ధాన్యాన్ని రైస్‌మిల్లర్లు తీసుకోరని తెలిపారు. ఈ విషయాన్ని గమనించి వడ్లు తడవకుండా చూడాలని రైతులకు వారు సూచించారు.



ధర్మారం (బి) వద్ద ఆరబోసిన వడ్ల కుప్పను పరిశీలిస్తున్న అధికారులు

ఫంక్షనల్ వర్టికల్ సిబ్బందికి అభినందన



ప్రశంసపత్రాలు అందుకున్న సిబ్బందితో డీసీపీ(అడ్మిన్) మధుసూధన్‌రావు

ఖలీల్‌వాడి: ఫంక్షనల్ వర్టికల్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన నిజామాబాద్ పోలీస్ సిబ్బందికి ప్రత్యేక రివార్డులు శుక్రవారం ప్రకటించారు. మార్చిలో ఫంక్షనల్ వర్టికల్ పని తీరులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 76 మందికి డీసీపీ (అడ్మిన్) మధుసుదన్‌రావు ప్రశంసాపత్రాలు ఇచ్చి అభినందించారు. ఐటీ కోర్ ఇంచార్జీ సీఐ ముఖీద్‌పాషా, ఐటీ డోర్ సిద్ధిఖి, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్లపై ఆక్రమణలు తొలగించండి

నిజామాబాద్‌నాగారం: నగరంలోని రోడ్లను ఆక్రమించిన దుకాణాలను వెంటనే తొలగించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు శుక్రవారం మున్సిపల్ కమిషనర్ చిత్రామిశ్రాకు వినతిపత్రం అందజేశారు. తోపుడుబండ్లు, చిరు వ్యాపారులు రోడ్డుని ఆక్రమించి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నారన్నారు. కొందరు ఆకతాయిలు మహిళలు, యువతులతో అసభ్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. అధికారులు స్పందించి ట్రాఫిక్ క్రమబద్ధీకరించి ఆక్రమణలు తొలగించాలని కోరారు. నాయకులు స్వామి యాదవ్, నారాయణ యాదవ్, సుధాకర్, కోడూరు నాగరాజు, శ్రీనివాస్‌శర్మ పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

ఆధ్యాత్మికం

ఘనంగా కుంకుమార్చనలు



నిజామాబాద్ సిటీ: నగరంలోని మారుతినగర్‌లో జరుగుతున్న మహాయాగ మహోత్సవంలో శుక్రవారం కుంకుమార్చన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణజ్యోతి స్వరూపానంద స్వామి ప్రవచనలు చేశారు. ఎమ్మెల్యే గణేష్‌గుప్తా ప్రజల తరఫున స్వామి వారిని కలిసి, ఈ మహోత్సవాన్ని తలపెట్టినందుకు కృతజ్ఞతలు తెలిపి ఆశీర్వాదం తీసుకున్నారు. స్వామీజీ ఆయనకు మంగళ శాసనాలు అందజేశారు. మహిళా ఆర్థిక అభివృద్ధి సంస్థ చైర్‌పర్సన్ ఆకుల లలిత, మహిళలు పాల్గొన్నారు.

మైసమ్మ ఆలయ వార్షికోత్సవం



నిజామాబాద్ సిటీ: నగరంలోని బొందిల రజక సంఘం ఆధ్వర్యంలో మైసమ్మ మందిరం ఆరవ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సంఘ సభ్యులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు.

బీడీ కార్మికులకు జాతీయ వేతనం అమలు చేయాలి

నిజామాబాద్‌నాగారం: దేశ వ్యాప్తంగా బీడీ కార్మికులందరికి ఒకే రకమైన జాతీయ వేతనం అమలు చేయాలని బీడీ కామ్‌గార్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఏఎస్ పోశెట్టి డిమాండ్ చేశారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఆయన మాట్లాడారు. ఒకే శ్రమకు ఒకే వేతనం ఉండాలన్నారు. దేశంలో ఉన్న బీడీ కార్మికులందరికి సమాన న్యాయం చేయాలన్నారు. ఈసందర్భంగా 50ఏళ్ల పోరాటం బీడీ కార్మికుల బుక్‌ను ఆవిష్కరించారు. నాయకులు సాయిలు, దేవేందర్, స్వామి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

నిజామాబాద్‌అర్బన్: ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తామని మెడికల్ కళాశాల సూపరింటెండెంట్, టీఎన్జీవోస్ ఉపాధ్యక్షుడు పెద్దోల నాగరాజు అన్నారు. బీసీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మెడికల్ కళాశాల సూపరింటెండెంట్ నాగరాజును సన్మానించారు. సంఘం అధ్యక్షుడు వినోద్‌కుమార్, తదితరులు ఉన్నారు.

టీపీవో బదిలీ

నిజామాబాద్‌నాగారం: టౌన్‌ప్లానింగ్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న టీపీవో ప్రవీణ్ బదిలీ అయినట్లు శుక్రవారం ఉత్తర్వులు వచ్చాయి.. మరో టీపీవో రాజేంద్రప్రసాద్ డిప్యూటేషన్ మాత్రం రద్దు కాలేదు. ఒక్కరినే బదిలీ చేయడం వెనుక పైరవీలు జరిగాయని పలువురు చర్చించుకుంటున్నారు.

ధాన్యాన్ని దళారులకు విక్రయించొద్దు

నిజామాబాద్‌నాగారం: రైతులు తమ ధాన్యాన్ని దళారులకు విక్రయించవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని, అర్బన్ ఎమ్మెల్యే గణేష్ గుప్తా సూచించారు. నగరంలోని జీజీ కళాశాల ఆవరణలో శుక్రవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మద్దతు ధరకు పంటను విక్రయించుకోవడం ద్వారా రైతులకు న్యాయం జరుగుతుందన్నారు. మేయర్ నీతూకిరణ్, చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్లు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

రియల్ ఎస్టేట్ సంఘ భవన నిర్మాణానికి భూమిపూజ

నిజామాబాద్ సిటీ/నిజామాబాద్‌నాగారం: నగర శివారులోని తుల్జా భవానీనగర్‌లో పట్టణ రియల్ ఎస్టేట్ సంఘం భవన నిర్మాణానికి శుక్రవారం ఎమ్మెల్యే గణేష్‌గుప్తా భూమిపూజ నిర్వహించారు.కార్పొరేటర్ ఉమారాణి, సంఘం అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిరాజాప్రవీన్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

గోనె రెడ్డి సంఘం భవన నిర్మాణానికి..

నిజామాబాద్‌నాగారం: నగరంలోని కోటగల్లీలో నిర్మించనున్న గోనెరెడ్డి సంఘం భవన నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. గొనెరెడ్డి సంఘం సభ్యులు, కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

పుప్పాల రవీందర్‌కు సన్మానం..

నిజామాబాద్‌నాగారం/నిజామాబాద్‌అర్బన్: కుటుంబ పోషణకు గల్ఫ్ వెళ్లి, అక్కడ ఉద్యోగాలు చేస్తున్న తెలంగాణ బిడ్డల బతుకు చిత్రంపై పరిశోధన చేసిన డాక్టర్ పుప్పాల రవీందర్‌ను ఎమ్మెల్యే గణేష్‌గుప్తా శుక్రవారం సన్మానించారు. రవీందర్ పరిశోధనతో, మున్నూరుకాపుల ఖ్యాతిని గొప్పగా చాటరన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

డిచ్‌పల్లి: మండలంలోని డిచ్‌పల్లి సొసైటీ ఆధ్వర్యంలో ఖిల్లా డిచ్‌పల్లి, దూస్‌గాం, ఘన్‌పూర్ గ్రామాల్లో శుక్రవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎంపీపీ గద్దె భూమన్న, సొసైటీ చైర్మన్ గజవాడ జైపాల్ ప్రారంభించారు. సర్పంచులు గడ్డం రాధకిష్టారెడ్డి, శివారెడ్డి, కవిత తదితరులు పాల్గొన్నారు. దూస్‌గాంలో కొనుగోలు కేంద్రం ప్రారంభానికి వచ్చిన ఎంపీపీ గద్దె భూమన్నతో బీఆర్‌ఎస్ నాయకులు వాగ్వాదానికి దిగారు. దూస్‌గాం గ్రామాభివృద్ధికి ఏం చేశారని ప్రశ్నించారు. సొసైటీ చైర్మన్ జైపాల్ సముదాయించడంతో బీఆర్‌ఎస్ నాయకులు శాంతించారు.



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ భూమన్న, సొసైటీ చైర్మన్ జైపాల్

మార్కెట్‌లో రంజాన్ సందడి





నగరంలో దుకాణాల వద్ద కొనుగోళ్లు చేస్తున్న మైనారిటీలు.. విక్రయించడానికి సిద్ధంగా ఉన్న సేమియా

నిజామాబాద్ సిటీ: నగరంలోని మార్కెట్లో రంజాన్ సందడి నెలకొంది. పండుగ సందర్భంగా ముస్లింలు షిర్‌కుర్మా పాయసం తీసుకునే పాత్రలు, సెమియాలు, డ్రైఫ్రూట్స్ అత్తర్లు, కాస్మెటిక్ వస్తువులను కొనుగోలు చేశారు. రోజంతా వ్యాపారాలు జోరుగా సాగాయి.

మహిళ అదృశ్యం

సిరికొండ: మండలంలోని తూంపల్లి గ్రామానికి చెందిన కైరి శారద అనే మహిళ ఈనెల 20న ఇంటి నుంచి వెళ్లి, తిరిగి రాలేదని ఎస్సై నర్సింలు శుక్రవారం తెలిపారు. దీంతో సదరు మహిళ తల్లి సుగుణ పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఫిర్యాదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈమేరకు అదృశ్యం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

దంతవైద్య శిబిరం

నిజామాబాద్ సిటీ: కాలూర్ గ్రామంలో మేఘన ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెంటల్ సైన్స్‌స్ ఆధ్వర్యంలో డెంటల్ క్యాంప్ ఏర్పాటు చేశారు. అలాగే మల్లారం గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ నగేష్, వైస్ ఎంపీపీ సాయిలు ప్రారంభించారు. వీడీసీ అధ్యక్షుడు పోలా శ్రీనివాస్‌రెడ్డి, రాంగోపాల్‌రెడ్డి, పైసా స్వామి, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

25 నుంచి యోగా సంస్కార శిక్షణ

నిజామాబాద్ సిటీ: నగరంలోని దయానంద యోగా కేంద్రంలో 25నుంచి మే 14 వరకు బాలబాలికల వేసవి కాల ఉచిత యోగా సంస్కార శిక్షణ శిబిరం నిర్వహించనున్నట్లు శిక్షకుడు యోగా రాంచందర్ ఒక ప్రకటనలో తెలిపారు. యోగాసనాలు, ప్రాణాయామము, ధ్యానం, అనుభవజ్ఞులైన శిక్షకుల ద్వారా సంస్కార శిక్షణ, నీతి కథలు, భగవద్గీత, వేదమంత్రాలు, పితృభక్తి, దైవభక్తిలపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. వివరాలకు 9849845550, 9948098000ను సంప్రదించాలని కోరారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	61,300	వెండి (కిలో)	74,500
22 క్యారెట్స్	56,517		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	6	12	క్యాప్సికం	40	60
బెండకాయ	30	50	గాజరుగడ్డ	15	30
బీరకాయ	30	50	పచ్చిమిర్చి	30	50
దొండకాయ	20	40	దోసకాయ	15	30
బీర్నీసుకాయ	60	80	ఆలుగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిగడ్డ	10	20
వంకాయ	15	30	గోబిపువ్వు	25	50
పాలకూర	20	40	బీట్‌రూట్	25	50
మెంతికూర	50	70	గోరు చిక్కుడు	50	70
కొత్తిమీర	35	60	చిక్కుడుకాయ	30	50
పుదీనా	20	40			

– ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏపియన్)

స్క్రీన్-1– విరూపాక్ష – 10.20, 1.25, 4.30, 7.35, 10.35
స్క్రీన్-2– దసరా – 1.35
ఈవిల్ డెడ్ రైజ్ (ఇంగ్లీష్) 4.35, 10.25
శాకుంతలం – 7.25
స్క్రీన్-3– కిసి కా భాయ్ కిసి కీ జాన్ (హిందీ) 10.45, 1.40, 4.25, 7.30, 10.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1– కిసి కా భాయ్ కిసి కీ జాన్ (హిందీ) 10.05, 1.15, 4.25, 7.35, 10.45
స్క్రీన్-2– విరూపాక్ష –9.55, 1.00, 4.05, 7.10
కిసి కా భాయ్ కిసి కీ జాన్ (హిందీ) 10.15
స్క్రీన్-3– కిసి కా భాయ్ కిసి కీ జాన్ (హిందీ) 10.40
విడుదల పార్ట్-1 – 1.50; ఈవిల్‌డెడ్ రైజ్ (ఇంగ్లీష్) – 8,10; విరూపాక్ష – 10.30
స్క్రీన్-4– ఈవిల్‌డెడ్ రైజ్ (ఇంగ్లీష్) – 11.10, 10.05(రాత్రి)
శాకుంతలం – 1.30; దసరా – 4.35; హలో మీరా – 7.50

దేవి రావణాసుర
నటరాజ్ కిసి కా భాయ్–కిసి కీ జాన్(హిందీ)
లలితామహల్ దసరా
విజయ్ విరూపాక్ష

సంక్షిప్తం

సీఎంఆర్‌ఎఫ్ ఎల్‌వోసీ అందజేత

సిరికొండ: మండలంలోని పెద్దవాల్గోట్‌కు చెందిన ఓ బాధిత కుటుంబానికి శుక్రవారం రూ.3లక్షల సీఎంఆర్‌ఎఫ్ లెటర్ ఆఫ్ క్రెడిట్(ఎల్‌ఓసీ) లెటర్‌ను ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అందజేశారు. జెడ్పీటీసీ మాన్‌సింగ్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, సర్పంచ్ గంగదాసు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ధరిత్రి దినోత్సవం

సిరికొండ: మండలకేంద్రంలోని సత్యశోధక్ పాఠశాలలో శుక్రవారం ప్రపంచ ధరిత్రి దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు సేవ్ ఎర్త్ అనే ఆంగ్ల అక్షరాల క్రమంలో కూర్చొని సందేశం ఇచ్చారు. అలాగే గణిత శాస్త్రవేత్త, మానవ గణనయంత్రం శకుంతలదేవి వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు.

రంజాన్ కిట్ల పంపిణీ

సిరికొండ: మండల కేంద్రంలోని కిడ్స్‌పార్క్ పాఠశాలలో శుక్రవారం ముస్లిం విద్యార్థులకు రంజాన్ కిట్లను కరస్పాండెంట్ జాకీర్ హుస్సేన్ పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తాళ్లరామడుగులో ఇఫ్తార్ విందు

సిరికొండ: మండలంలోని తాళ్లరామడుగులో శుక్రవారం బీఆర్‌ఎస్ నాయకుడు బండారి నరేష్ ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

సైన్స్ పరికరాల అందజేత

ధర్పల్లి: మండలంలోని దుబ్బాక్, ధర్పల్లి ప్రాథమిక పాఠశాలలకు సైన్స్, గణిత పరికరాలను ఎంపీపీ సారిక హనుమంత్ రెడ్డి శుక్రవారం అందజేశారు. సర్పంచులు వెంకటేష్, ఆర్మూర్ బాలరాజ్, ఉప సర్పంచ్ ప్రతాప్ గౌడ్, శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తకు మోపెడ్..

ఖలీల్‌వాడి: నగరంలోని మాజీ మేయర్ ధర్మపురి సంజయ్ తన నివాసంలో శుక్రవారం కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త ఖాజాబాయ్‌కు టీవీఎస్ మోపెడ్ అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

రంజాన్ పండుగ శుభాకాంక్షలు

ఖలీల్‌వాడి: రంజాన్ పండుగ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి ముస్లింలకు ఒక ప్రకటనలో పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అల్లా ఆశిస్సులు మీపై ఉండాలని కోరుకుంటున్నానన్నారు.

బాధితుడికి పరామర్శ

సుభాష్‌నగర్: నగరంలోని బీజేపీ బూత్‌స్థాయి అధ్యక్షుడు చిల్కే గణేష్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైయ్యాడు. దీంతో శుక్రవారం బాధితుడిని పార్టీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ పరామర్శించారు. నాయకులు రాజు, రాంప్రసాద్, భాస్కర్, శివాజీ, భీమన్న ఉన్నారు.

చలివేంద్రం ప్రారంభం

నిజామాబాద్ సిటీ: నగరంలోని గీత భవనంలో శుక్రవారం అఖిల భారతీయ భగవద్గీత కేంద్ర ప్రచార మండలి ఇందూర్ శాఖ ఆధ్వర్యంలోఉచిత మజ్జిగ, చలివేంద్ర కేంద్రాన్ని గీత భవనం ప్రధాన కార్యదర్శి మేడిచర్ల ప్రభాకర్‌రావు, ప్రతినిధులు ప్రారంభించారు. యోగ రామచంద్రం, బొడ్డు దయానంద్, అరెట్టి లక్ష్మీ నారాయణ, జనగామ చంద్రశేఖర శర్మ తదితరులు పాల్గొన్నారు.